689) దేసాళం / కాపీ

ప॥ ఇంతగా మన్నించి వేడుకొంటి నిలలోన। వింతగా నెవ్వరినిక వేడబోయ్యేనయ్యా॥

చ॥ కలవారిలోన నీవు గలవాడవని నేను। కలసి లేనివారిలో కర్మములేనివాడను।
బలుపులలో నీదాస్యబలవంతుడ నేను। యెలమి మాకిక జూడ నేమిగడమయ్యా॥

చ॥ నెమ్మదిలోనివారిలో నీకుక్షిలోపలివాడ। నమ్మనివెలివారిలో నాస్తికులవెలివాడ।

*****************************************************************************



*****************************************************************************

నమ్మి పదస్థులలోన పరమపదమువాడ। ఇమ్మని నిన్నడిగేది ఇక నేటిదయ్యా॥

చ॥ ధర్మపువారిలో నీదయాధర్మపువాడ। మర్మపువారిలో నీమాయలమర్మమువాడ।
అర్మిలి శ్రీవేంకటేశ అంతర్యామివి నీవు। నిర్మించినవాడ నేను నెలకొంటినయ్యా॥